## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం, జనవరి 5, 2026 పేజీలు: 7


## ప్రజల రక్షణే కామారెడ్డి

# పోలీసుల లక్ష్యం

- -ఆపరేషన్‌కవచ్‌లో భాగంగా వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత
- - సిబ్బందిని అభినందించి క్యాష్ రివార్డు అందజేసిన జిల్లా ఎస్పీ
- - కామారెడ్డి జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర



కామారెడ్డి ప్రతినిధి జనవరి 4. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ కవచ్ కార్యక్రమం గణనీయమైన ఫలితాలను ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా అంతరాష్ట్ర దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు తగదల, గంజాయి రవాణా వంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టడంతో పాటు జిల్లాలో నేరలను అదుపులోకి తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో రాత్రి వేళల్లో జిల్లా వ్యాప్తంగా

- మిగతా 2లో..

## సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి

# కృషి చేయాలి

### నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన ఎమ్మెల్యే తోట లక్ష్మ కాంతారావు

**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జనవరి 4**



జుక్కల్ నియోజకవర్గంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులతో బిచ్కుంద మండల కేంద్రంలోని బండాయప్ప ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే తోట లక్ష్మ కాంతారావు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలుఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మ కాంతారావు మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు తమ విధులపై పూర్తి అవగాహన కలిగి, పరస్పర సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మహిళా

- మిగతా 2లో..

## ఫ్రూట్ మార్కెట్ల తనిఖీ చేసిన

# పోలీస్ కమిషనర్



2 లో

## అనుమానాస్పద మృతి కేసులో

# హత్య కోణం నిర్ధారణ

భార్యతో పాటు ఆరుగురు అరెస్ట్ సుపారి హత్య వెలుగు చూచిన మాక్లూర్ ఘటన



2 లో

## సీఎంను కలిసిన

# ఎమ్మెల్యే రాకేష్



2 లో

### ప్రజల రక్షణే కామారెడ్డి

# పోలీసుల లక్ష్యం

ప్రతీ వాహనం కూడా తనిఖీ చేయబడుతున్నాయి.
ఆపరేషన్ కవచ్ లో భాగంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సన్నపల్లి చౌరస్తా వద్ద రాత్రి సమయంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ బృందం అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ క్రమములో హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆటోను కూడా ఆపి అనుమానంతో పూర్తిగా తనిఖీ చేయగా అందులో ఏర్పడకుండా దాచిన గంజాయిని గుర్తించారు. వెంటనే ఆటోలో గంజాయిని తరలిసుతున్న ముగ్గురు నిందితులను పట్టుకొని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ నందు అప్పగించగా, దేవునిపల్లి పియస్ అధికారులు వారిపై కేసు నమోదు చేసి ముగ్గురు నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది.
రాత్రి తీవ్ర చలిలోనూ విధులు నిర్వహిస్తూ అప్రమత్తతతో వ్యవహరించి గంజాయి రవాణా చేస్తున్న నేరస్తుల పట్టివేతలో కీలక పాత్ర పోషించిన 6 గురు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి క్యాష్ రివార్డుతో సత్కరించడం జరిగింది.
వారి వివరాలు:

1. ఎల్. నరసయ్య (ఏఎస్ఐ, దేవునిపల్లి), 2. సుబ్బారెడ్డి (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్),
3. రెడ్డి నాయక్ (ఏఆర్ హెడ్ కానిస్టేబుల్), 4. సంతోష్ (ఏఆర్ కానిస్టేబుల్),
5. బలరాం (ఏఆర్ కానిస్టేబుల్) 6. భూపతి (హెూమ్ గార్డ్ ఉ దేవునిపల్లి పీఎస్)

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,
ప్రజల భద్రతే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. రాత్రి సమయంలో చలిని కూడా లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం ప్రతిరోజూ జిల్లా వ్యాప్తంగా రాత్రి సమయములో కూడా ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆపరేషన్ కవచ్ ద్వారా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ తనిఖీల్లో భాగంగానే నర్సన్నపల్లి వద్ద తనిఖీ చేయగా గంజాయి పట్టివేత జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలోని పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో పనిచేయడం ఎంతో సంతోషకరమని, విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరిస్తూ నేరస్తుల ప్రతీకదలికపై కఠినంగా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తే గౌరవం, గుర్తింపు, రివార్డులు వాటంతట అవే వస్తాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమంగా పని చేసే పోలీస్ సిబ్బందికి తగిన అవార్డులు, రివార్డులు ఇకపై కూడా తప్పకుండా అందజేయబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో గంజాయి, దొంగతనాలు మరియు ఇతర అక్రమ కార్యకలాపాలను అణచివేయడానికి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు కొనసాగిస్తుంది. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు

### సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి

# కృషి చేయాలి






సర్పంచ్‌లు స్వయంగా ముందుండాలిసర్పంచ్‌ల విధి నిర్వహణలో వారికి పూర్తిస్థాయి స్వేచ్ఛ ఇవ్వాలని, ముఖ్యంగా మహిళా సర్పంచ్‌ల స్థానంలో కుటుంబ సభ్యులు జోక్యం చేసుకోకుండా, మహిళా సర్పంచ్‌లే స్వయంగా బాధ్యతలు నిర్వహించాలని స్పష్టంగా చెప్పారు. గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యం
గత ప్రభుత్వంలో జుక్కల్ నియోజకవర్గం తీవ్ర నిర్లక్ష్యనికి గురైందని పేర్కొన్న ఎమ్మెల్యే, ఇప్పుడు అందరం కలిసి పునర్నిర్మాణం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, త్రాగునీరు, ప్రాథమిక ఆరోగ్య సేవలు వంటి మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ముందుకు సాగాలని తెలిపారు.

**సర్పంచ్‌లకు పూర్తి సహకారం**

గ్రామాల అభివృద్ధికి సంబంధించి ప్రతి సర్పంచ్‌కు తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలపడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఇందిరమ్మ ఇండ్లు, సంక్షమ పథకాలపై దృష్టినియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నదే తన ఆశయమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షమ పథకాలు అందేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.

**పార్టీలకు అతీతంగా పాలన**

సర్పంచ్‌లు హుందాగా వ్యవహరించి, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ కలుపుకొని వెళ్లాలని, గ్రామాభివృద్ధిలో అందరినీ భాగస్వాముల్ని చేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.
కాంగ్రెస్ ఘన విజయం ఉ భవిష్యత్ లక్ష్యలు
సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు, గౌరవం ఉంటుందని భరోసా ఇచ్చారు. జుక్కల్ నియోజకవర్గంలో 164 స్థానాలకు గాను 127 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, ఈ ఫలితాలతో నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు తిరుగులేదని నిరూపితమైందని సంతోషం వ్యక్తం చేశారు.

**రాబోయే ఎన్నికల్లో మరింత విజయానికి దిశానిర్దేశం**

ఇదే ఉత్సాహంతో రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహుమతిగా అందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్ని మండలాల అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్‌లు, పార్టీ సీనియర్ నాయకులు, నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గుంతల పూడ్చివేత

**కామారెడ్డి రూరల్ జనవరి 4 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఈరోజు ఆటో ఆధ్వర్యంలో గుంతలు పూడ్చడం జరిగింది నల్ల పోచమ్మ నుండి గర్గుల్ వరకు భారత్ మాతా నుండి రంగంపేట వరకు గుంతలు పూర్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి ఆటో యూనియన్ అధ్యక్షులు గైని రాజ్ కుమార్ కడరీ మల్లేష్ కంచర్ల రవి ఎస్పీ మహేందర్ చేటు కూరి అశోక్ చిందం రవి షేక్ అజిత్ రమేష్ కనికంటి శ్యామ్ సంతోష్ రాజలింగం ఎస్పీ మహేందర్ చిట్కురి ప్రవీణ్ కడారి మల్లేష్ సిమెంటు కంకర ఇసుక కల్పి రోడ్డు గుంతలు పూడ్చడం జరిగింది వీరికి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



### అనుమానాస్పద మృతి కేసులో

# హత్య కోణం నిర్ధారణ

**నిజామాబాద్ రూరల్: జనవరి, 4 (ప్రజా జ్యోతి)**

మాక్లూర్ మండలం బొర్గామ్ (కె) గ్రామంలో చోటుచేసుకున్న అనుమానాస్పద మృతి కేసులో సంచలన నిజాలు వెలుగులోకి వచ్చాయి. హార్ట్ అటాక్‌గా నమ్మించి అంత్యక్రియలు నిర్వహించిన ఘటన వెనుక పథకబద్ధమైన హత్య జరిగినట్లు పోలీసులు దర్యాప్తులో తేల్చారు. ఈ కేసులో మృతుడి భార్యతో పాటు మొత్తం ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. డిసెంబర్ 20, 2025న పల్లటి రమేశ్ (35) హార్ట్ అటాక్‌తో మృతి చెందాడని కుటుంబ సభ్యులు పేర్కొనగా, మెడపై గాయాల ఆనవాళ్లు కనిపించడంతో అనుమానాస్పద మృతి కేసుగా పోలీసులు నమోదు చేసి లోతైన దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పునఃతవ్వకం (ఎక్స్యూమేషన్) చేసి పోస్టుమార్టం నిర్వహించగా, నిద్రమాత్రలు ఇచ్చి దిండు, టవల్‌తో ఊపిరాడకుండా హత్య చేసినట్లు నిర్ధారణ అయ్యింది. దర్యాప్తులో మృతుడి భార్య పల్లటి సౌమ్య ఏ పందుల అరుణలతకు నాలేశ్వర్ దిలీప్‌తో అక్రమ సంబంధం ఉన్నట్లు తేలింది. భర్త అడ్డు తొలగించుకునేందుకు రూ. 35 వేల సుపారీ ఇచ్చి హత్యకు కుట్ర పన్నినట్లు పోలీసులు వెల్లడించారు. డిసెంబర్ 19 రాత్రి భోజనం అనంతరం నిద్రమాత్రలు ఇచ్చి, ఆమె సహకారంతో దిలీప్, అతని తమ్ముడు అభిషేక్ కలిసి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నారు. ఈ కేసులోఅరెస్టైన నిందితులు:పల్లటి సౌమ్య ఏ పందుల అరుణలత (భార్య),నాలేశ్వర్ దిలీప్ (ప్రియుడు),యెర్రోల్ల అభిషేక్,బంటు జితేందర్ ఏ బబ్లూ,కెలోత్ శ్రీరామ్ ఏ బబ్లూ,రమావత్ రాకేశ్. మోసిన్ అనే మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. రికవరీ:
నిద్రమాత్రల స్ట్రిప్, హత్యకు ఉపయోగించిన దిండు, టవల్,రూ. 35,000 నగదు, ఒూ స్కూటీ, 5 మొబైల్ ఫోన్లు. జతీ.చీశీ 283/2025 కింద దీచీ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి నిందితులనున్యాయస్థానానికి తరలించారు. ఈ కేసును నిజామాబాద్ డివిజన్ ఏసీపీ ఎల్. రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నార్త్ రూరల్ సీఐ బి. శ్రీనివాస్, ఎస్ఐ ఎం. రాజశేఖర్, మాక్లూర్ పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా ఛేదించారు. నిందితులను పట్టుకున్న పోలీస్ బృందాన్ని ఏసీపీ అభినందించారు.

### ఫ్రూట్ మార్కెట్ల తనిఖీ చేసిన

# పోలీస్ కమిషనర్

నిజామాబాద్ రూరల్: జనవరి, 4 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్రూట్ మార్కెట్లను గురువారం సాయంత్రం గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్., గారు ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ఫ్రూట్ మార్కెట్, స్టార్ ఫ్రూట్ మార్కెట్, ఎం.ఆర్ ఫ్రూట్ మార్కెట్‌తో పాటు గోదాములను ఆయన పరిశీలించారు. ఫ్రూట్ మార్కెట్లలోని యజమానులు, అక్కడ పనిచేస్తున్న కార్మికులతో పోలీస్ కమిషనర్ మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. ఫ్రూట్ మార్కెటింగ్ ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచేందుకు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీల పూర్తి వివరాలు, గుర్తింపు కార్డులను సేకరించి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్‌ను సక్రమంగా నిర్వహించాలని, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా చూసుకోవాలని మార్కెట్ నిర్వాహకులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ తనిఖీల సమయంలో వన్‌టౌన్ 4 పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీ కే. వెంకట్రావు, ఫ్రూట్ మార్కెట్ యజమానులు హైమద్, షకీల్, కలీం, ఇమ్రాజ్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే రాకేష్

**ఆర్మూర్,జనవరి 4(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ సీఎం రేవంత్ రెడ్డి నీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎమ్మెల్యే సీఎం కు ఆర్మూర్ పట్టణంలో నూతన మున్సిపల్ కార్యాలయం కోసం 5కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరగా అతి త్వరలో భూమి పూజ కార్యక్రమం కు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం ఆర్మూర్ నియోజకవర్గంనికి వస్తాను అని సీఎం తెలిపినట్లు ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి అన్నారు
నియోజకవర్గంలో పలు సమస్యలు పై సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు 5కోట్ల రూపాయలు మంజూరు చేసిన సీఎం కు ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పోతంగల్ కలాన్ క్రీడాకారిణి ఎంపిక

**గాంధారి, జనవరి 4 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని అబ్దుల్ అలియా జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికై మండలానికి గర్వకారణంగా నిలిచింది. నారాయణపేట్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన అండర్‌ఉ14 హ్యాండ్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టుకు నాయకత్వం వహించిన ఆమె, జట్టు తృతీయ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు. మారుమూల గ్రామమైన పోతంగల్ కలాన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటూ, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పాఠశాల ఆవరణలో ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు మార్గదర్శకత్వంలో పట్టుదలతో క్రీడా శిక్షణ పొందుతూ హ్యాండ్‌బాల్‌లో నైపుణ్యం సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రంగారావు పేర్కొన్నారు. జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తూ ఆమె తనదైన ప్రతిభను చాటుకుందని తెలిపారు. ఈ నెల జనవరి 5 నుంచి 10 వరకు రాజస్థాన్ రాష్ట్రం చిత్తూరుగఢ్ జిల్లా పరోలీలోని జి.యు.పి.ఎస్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున అబ్దుల్ అలియా పాల్గొననున్నట్లు వివరించారు. జాతీయ స్థాయిలో రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ అనుశ్రీ బాల్ రాజు, గ్రామస్తులు, యువకులు ఘనంగా అభినందించారు.



# సదాశివనగర్ సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా గణేష్ నాయక్

**సదాశివనగర్, జనవరి4 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా (యాచారం) సర్పంచ్ బానోత్ గణేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనకు వివిధ గ్రామాల సర్పంచులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల ఫోరం అధ్యక్షుడు మాట్లాడుతూ...సర్పంచుల సమస్యల కోసం నిరంతరం కృషిచేసి వారికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యానాయక్, సీడీసీ చైర్మన్ ఇర్షద్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్, మాజీ వైస్ ఎంపీపీ రూపేందర్ రెడ్డి, దేవేందర్, విండో మాజీ అధ్యక్షులు సదాశివరెడ్డి, శంకర్ నాయక్, దేవేందర్, హరి,వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



# మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు నాయకత్వంలో రిటైర్డ్ సీఐ చందర్ రాథోడ్‌కు ఘనంగా సన్మానం

**గాంధారి, జనవరి 4 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని వెంకటాపూర్ తాండఉకంచరాయి తాండకు చెందిన రిటైర్డ్ ట్రాఫిక్ పోలీస్ సీఐ కేతావత్ చందర్ రాథోడ్ పదవి విరమణ చేసిన శుభసందర్భంగా ఆదివారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధారి మాజీ జడ్పీటీసీ హరలే తానాజీ రావు, మాజీ ఎంపీపీ రాధాబలరాం నాయక్‌లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పోలీస్ శాఖలో చందర్ రాథోడ్ అంకితభావంతో, నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందారని ప్రశంసించారు. ప్రజాసేవలో ఆయన చేసిన కృషి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ సాయిరాం, సర్పంచ్ లక్ష్మణ్, మాజీ సర్పంచులు చందర్ నాయక్, అబ్దుల్ ఫారుక్, మల్లెబోయిన నారాయణ, బల్వంత్ రావు, మాజీ వైస్ చైర్మన్ బన్సీ లాల్‌తో పాటు




నాయకులు దేవిసింగ్, రవి, బాలరాజ్, దాన సాయిలు, తుకారాం తదితరులు పాల్గొని చందర్ రాథోడ్‌కు అభినందనలు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 3. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండలంలోని ఆదివారం అక్కాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లపు దేవరాజు తండ్రి మరియు అరిగే దశరథం తండ్రి గత వారం క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న కామారెడ్డి మాజీ శాసనసభ సభ్యులు గంప గోవర్ధన్ వారి కుటుంబలను ఓదార్చి పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాచారెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల బాలచంద్రం, మరియు పాల్వంచ మండల పార్టీ అధ్యక్షులు రాజా గౌడ్, పొన్నాల శ్రీకాంత్ రెడ్డి, గ్రామ మాజీ ఎంపీటీసీ బట్ట లత రమేష్, మాజీ ఉపసర్పంచ్ మోతుకు ఎల్లయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు బాపురెడ్డి, మరియు నాయకులు బాబు, డి, లింగం వార్డు సభ్యులు బట్ట ఎల్లయ్య, గడ్డం శ్రీనివాస్, తోకల కిషన్, అబ్దుల్, ఖాన్ ఎజాజ్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన పాలకవర్గాన్ని సన్మానించిన గోనరెడ్డి సంఘ సభ్యులు



**సదాశివనగర్ జనవరి 4 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి పంచాయతీ నూతన పాలకవర్గాన్ని ఆదివారం గోనె రెడ్డి సంఘ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోనేరెడ్డి అధ్యక్షులు బొలిపల్లి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రంగాలలో సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్ర విట్టల్, కార్యదర్శి చిట్కురి మహేందర్ రెడ్డి, కోశాధికారి ఎర్ర శ్రీకాంత్, సంఘ సభ్యులు మద్దుల రాములు, చిట్కూరి రాజేశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి, నర్సారెడ్డి, ఎర్ర సంతోష్ రెడ్డి, వంగరాజు రెడ్డి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# పోచారం రెడ్డి సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి



**నాగిరెడ్డిపేట్,జనవరి04(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలో పోచారం గ్రామంలో ఆదివారం నూతన రెడ్డి సంఘాన్ని ఏర్పాటు చేసారు. రెడ్డి సంఘ అధ్యక్షుడిగా అకిరెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రెడ్డి సంఘం నాయకులు ఆయనను శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. రెడ్డి సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని సంఘ సభ్యులు తెలిపారు.

# స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్రులు

**నాగిరెడ్డిపేట్,జనవరి04(ప్రజాజ్యోతి):**

తమతో పాటు చదువుకున్న మిత్రురాలి భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మిత్రులంతా కలిసి స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేశారు. 1998 -99 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న మిత్రులందరూ ప్రతి నెల కొంత డబ్బులను పోగు చేసి ఆపద సమయంలో,అత్యవసర సమయంలో సహాయం అందించేందుకు కొంత నిధిని పోగు చేస్తున్నట్లు స్నేహితులు తెలిపారు. కాగా తమతో పాటు పదో తరగతి చదువుకున్న బంజర గ్రామానికి చెందిన స్నేహితురాలు కమల భర్త ఇటీవలే మరణించడంతో చిన్ననాటి స్నేహితులంతా కలిసి ఆదివారం ఆమె కుటుంబానికి రూ.15, 000/- ఆర్థిక సహాయం అందించి స్నేహితురాలికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు శివాగౌడ్,లింబ్య,షఫీ తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ జెండా ఆవిష్కరణ...





**నాగిరెడ్డిపేట్,జనవరి04(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరించారు.ప్రతి సంవత్సరంలాగే ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి అనంతరం నూతన కమిటీ ఎన్నుకుంటామని దాంట్లో బాగంగా ఆదివారం ముదిరాజుల జెండాను ఆవిష్కరించి కమిటీని ఎన్నుకున్నట్లు ముదిరాజ్ మాజీ అధ్యక్షుడు మల్కు తిరుపతి తెలిపారు.ఆయన మాట్లాడుతూ ముదిరాజులు రాష్ట్రంలోనే అందరికంటే అధిక సంఖ్యలో ఉన్నామని ముదిరాజులంతా ఏకమైతే ఏదైనా సాధించవచ్చని,ముందు ముందు అన్ని రంగాల్లో ముదిరాజులు ముందుండాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మాజీ ఉపాధ్యక్షుడు నర్సింలు,మాజీ కోశాధికారి యదఃయ్య,ముదిరాజ్ సంఘ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**ముదిరాజ్ సంఘం నూతన కమిటీ....**

అధ్యక్షులుగా అల్లూరి విష్ణువర్ధన్,ఉపాధక్షులుగా పుట్టి రమేష్,అంతన్నగారి నర్సింలు,ప్రధానకార్యదర్శిగా నాసంపల్లి గోపాల్,కోశాధికారిగా గుర్రాల శేఖర్, కార్యదర్శులుగా గడ్డం రమేష్,శాగంటి భవేష్,సలహాదారులుగా మల్కు రాజు, పోచమ్మల పవన్ కళ్యాణ్, పచ్చంటి చందర్, బాసారం దుర్గయ్య మన్నె శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు అల్లూరి విష్ణువర్ధన్ తెలిపారు.

## అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న ప్రముఖ బిల్డర్, విద్యాదాత, సంఘ సేవకులు

### - విద్యా సంస్థల క్యాలెండరు ఆవిష్కరణ





**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 4**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలు విద్యాసంస్థల నిర్వాహకులు గురువేందర్ రెడ్డి శనివారం ఏర్పాటు చేసిన అయ్యప్ప మహా పడిపూజలో కామారెడ్డి జిల్లాలోని బీబీపేట మండలం జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ బిల్డర్, విద్యాదాత, సంఘ సేవకులు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. గురువేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివేకానంద బి టాపర్స్ పాఠశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల, పిజెఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాల, మంజీరా డిగ్రీ, పీజీ కళాశాల, కౌటల్య ఎడ్యుకేషనల్ అకాడమీ, ఎస్ ఏ వి సి ఒకేషనల్ కళాశాల తదితర విద్యాసంస్థల క్యాలెండర్ లను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రతినిత్యం వారు ఉన్నత లక్ష్యల వైపు అడుగు వేసేలా కృషి చేస్తున్న గురువేందర్ రెడ్డి ని అభినందించారు. ఈ విద్య జ్యోతి ఇలాగే కొనసాగుతూ కామారెడ్డి నుండి మరింత మంది విద్యార్థులను మేధావులుగా తయారు చేసి దేశానికి అందించాలన్నారు. అనంతరం అయ్యప్ప మాల ధారణ చేస్తూ 18 సంవత్సరాల పూర్తి చేసుకున్న గురువేందర్ రెడ్డి కి కంకణ ధారణ చేసి అయ్యప్ప స్వాములు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, మంజీరా డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, లెక్చరర్ గోపాల్ రెడ్డి, జనగామ గ్రామ సర్పంచి మట్ట శ్రీనివాస్, ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు బీబీపేట మాజీ వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, అశోక్ గౌడ్, చాట్ల బాబు, ఒడ్డే సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూరు మండల కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**బాన్స్వాడ ఆర్సీ, జనవరి 04 (ప్రజా జ్యోతి)**
బీర్కూరు మండల కేంద్రంలో ప్రపంచ ప్రఖ్యాత దృష్టి లోపితుల ఉపకారకుడు లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా లూయిస్ బ్రెయిలీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వికలాంగుల సంక్షమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి సాయిలు మాట్లాడుతూ, దృష్టి లోపితుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. అక్షరజ్ఞానం, విద్య, స్వావలంబన దిశగా దృష్టి లోపితులకు మార్గదర్శిగా నిలిచిన బ్రెయిల్ లిపి ప్రపంచానికి ఆయన అందించిన అమూల్యమైన వరమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వికలాంగులు అబ్దుల్ అహ్మద్, హైమాద్ హుస్సేన్, మొండి కిష్టయ్య, జోగు పీరయ్య, శంకరవ్వ, జక్కుల కిస్తవ్వ తదితరులు పాల్గొని లూయిస్ బ్రెయిలీ సేవలను స్మరించుకున్నారు. వికలాంగుల హక్కులు, సమాన అవకాశాలు, విద్యాఉఉపాధి రంగాల్లో మరింత ప్రోత్సాహం అందాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా బ్రెయిల్ లిపి ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, వికలాంగుల సంక్షమానికి ప్రభుత్వంతో పాటు సమాజం కూడా భాగస్వామ్యం కావాలని వక్తలు పిలుపునిచ్చారు.



## సిద్దాపూర్ రిజర్వాయర్ ను పరిశీలించిన పోచారం, కాసుల





**బాన్సువాడ ఆర్ సి జనవరి0 4 (ప్రజా జ్యోతి)**
బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలోని సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు కాంట్రాక్టర్ తో రిజర్వాయర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత లోపం లేకుండా చూడాలని సూచించారు.అనంతరం బాన్సువాడ గ్రామీణ మండలం కోనాపూర్ - హన్మాజీపేట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశాల పనుల పురోగతిని పోచారం పరిశీలించారు.

## రోడ్డు గుంతలు పూడ్చిన పాలక వర్గం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 4**
బీబీపేట మండలంలోనీ ఉప్పర్ పల్లి గ్రామంలో ఆదివారం రోజున గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు ఉప్పర్ పల్లి నుండి బీబీపేటకు వెళ్లే రోడ్డు పై గుంతలను సిమెంటు ఇసుక కలిసి పూడ్చుడం జరుగుతుంది. ఇట్టి గుంతలను సర్పంచ్ మమత, మల్లేష్, ఉప సర్పంచ్ బాబు, మరియు వార్డ్ మెంబర్స్ మరియు జిపి సిబ్బంది పూడ్చుడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మమత మల్లేష్, ఉప సర్పంచ్ బాబు,వార్డు సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## మూడవ రోజు కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం



**ఎల్లారెడ్డి జనవరి- 4 (ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగల్ గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆదివారంతో మూడవ రోజు ఉత్సాహంగా కొనసాగింది. విద్యార్థులు గ్రామ అభివృద్ధికి తమ సేవలను సమర్పిస్తూ రోడ్ల శు భ్రత, డ్రైనేజీ శుభ్రత, చెత్త నిర్వాహణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఇంటి ముందర ఉన్న చెత్తను సక్రమంగా తొలగించాలని ప్రజలకు చైతన్యం కల్పించడంతో పాటు, పోచమ్మ మందిరం పరిసరాల్లోని చెత్తను పూర్తిగా శుభ్రం చేశారు. ఈకార్యక్రమం ద్వారా విద్యార్థులు గ్రామంలో పరిశుభ్రత అందరికీ తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇంచార్జి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ

## మధుర జ్ఞాపకాలతో నిండిన స్నేహ సంగమం.

**పెద్ద కొడప్ గల్ : జనవరి 04 (ప్రజా జ్యోతి)**

పెద్ద కొడప్ గల్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం -2009-10 బ్యాచ్ ఆదివారం ఉత్సాహంగా జరిగింది. పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ విద్యాభ్యాస కాలంలోని మధుర స్మృతులను పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నేళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఆనందోత్సాహాలతో ఒకరికొకరు పలకరించుకుంటూ, పాఠశాల జీవితానికి సంబంధించిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి తరగతి గదులు, ఉపాధ్యాయులు, ఆటల మైదానాలు, వార్షికోత్సవాలు వంటి విషయాలు చర్చకు వచ్చాయి.కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యనందించిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పిన గురువుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.సమ్మేళనంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ,“ఈ పాఠశాల మాకు జీవితం ఇచ్చిన దిశను నిర్దేశించింది. ఇక్కడ నేర్చుకున్న విలువలే నేడు మమ్మల్ని ఉన్నతమైన స్థానంలో నిలబెట్టాయి” అని భావోద్వేగంగా పేర్కొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ‘‘మీరు ఈ రోజు సమాజంలో మంచి స్థాయికి చేరుకోవడం మా జీవితంలో మాకు లభించిన గొప్ప గౌరవం. పాఠశాలలో నేర్చుకున్న విలువలు,



క్రమశిక్షణ, బాధ్యతాభావం మీ జీవిత ప్రయాణానికి బలమైన పునాది కావాలి” అని వారు పేర్కొన్నారు.విద్యతో పాటు మానవీయ విలువలను పాటిస్తూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా మారాలని, తల్లిదండ్రులుఉగురువులను ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు.తమ విద్యాభ్యాసం సాగిన పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తోడ్పాటు అందించాలని, రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని గురువులు పిలుపునిచ్చారు.ఈ సమ్మేళనం ద్వారా పాత జ్ఞాపకాలు మరల గుర్తుకొచ్చాయని, విద్యార్థులతో గడిపిన రోజులు తమకు మరపురానివని గురువులు భావోద్వేగంతో తెలిపారు.ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్రులు

**నాగిరెడ్డిపేట్,జనవరి04(ప్రజాజ్యోతి):**

తమతో పాటు చదువుకున్న మిత్రురాలి భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మిత్రులంతా కలిసి స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేశారు.1998 -99 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న మిత్రులందరూ ప్రతి నెల కొంత డబ్బులను పోగు చేసి ఆపద సమయంలో,అత్యవసర సమయంలో సహాయం అందించేందుకు కొంత నిధిని పోగు చేస్తున్నట్లు స్నేహితులు తెలిపారు.కాగా తమతో పాటు పదో తరగతి చదువుకున్న బంజర గ్రామానికి చెందిన స్నేహితురాలు కమల భర్త ఇటీవలే మరణించడంతో చిన్ననాటి స్నేహితులంతా కలిసి ఆదివారం ఆమె కుటుంబానికి రూ.15, 000/- ఆర్థిక సహాయం అందించి స్నేహితురాలికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు పాల్గొన్నారు.



# రోడ్డుపై నీవు సరిగ్గా వెళ్తే నీవు దేశానికి బార్డర్లో సైనికుడివే

**ధర్పల్లి: జనవరి/ 4 (ప్రజా జ్యోతి)**

నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలంరోడ్డు భద్రత వారోత్సవాలు జనవరి 1 నుండి 31 వరకు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడానికి ధర్పల్లి బస్టాండ్ లో ఆటో డ్రైవర్ లకు, ద్విచక్ర వాహనదారులకు సరైన సూచనలు, అవగాహనకల్పిస్తున్న ధర్పల్లి ఎస్సై శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. నీవు మద్యం సేవించి వాహనం నడుపుతూ ఎదుటి వ్యక్తులకు గాని వెహికల్ గాని యాక్సిడెంట్ చేస్తే అన్యంపుడ్ని మెరుగని వారికి కాలు చేయు విరిగి మెదడుకు తాకి మరణిస్తే వారి కుటుంబ సభ్యుల పరిస్థితి ఏమిటి? నీవు తాగితే ఎదుటి వారికి శిక్ష పడుతుంది కదా రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, ప్రజల్లో రోడ్డు భద్రత గురించి చైతన్యం పెంచడానికి ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారి




కుటుంబాలకు సహాయం అందించడం, రోడ్డు భద్రత నియమాలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

### ఉప్లూర్ 1996-97 ఎస్ఎస్సి బ్యాచ్ చేయూత.

**కమ్మర్ పల్లి జనవరి 4,ప్రజా జ్యోతి**

కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో వారితోపాటు కలిసి చదువుకున్న చిన్ననాటి తోటి స్నేహితుడు తోడేటి అజయ్ అనుకోకుండా హఠాత్ మరణం చెందడం జరిగింది.దీనితో వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది, వారిది నిరుపేద కుటుంబం కావడంతో అతనితో పాటు కలిసి చదువుకున్న మిత్రులందరు (గర్ల్స్ అండ్ బాయ్స్ ) కలిసి ఆర్థిక సహాయం చేద్దామని ముందుకు వచ్చి 61500 రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు భార్య అందించడం జరిగింది.అలాగే వారి కుటుంబానికి ఎటువంటి కష్టం రాకుండా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో 1996-1997 ఎస్ఎస్సి బ్యాచ్ సభ్యులు సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్,తిరుపతి, డాక్టర్ అజీమ్, సాయి కృష్ణ ,తిరుపతి రెడ్డి , శ్రీనివాస్,తిరుమలేష్,దన్ రెడ్డి,మధు గౌడ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు



## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్



**నాగిరెడ్డిపేట్, జనవరి4(ప్రజాజ్యోతి):**

ఇటీవల బంజారా తండా గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దారావత్ సురేష్, ఉపసర్పంచ్ పోతుల భూమయ్య లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. .ఈ సందర్భంగా ఎస్సై ఇరువురికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లింభ్య నాయక్, బన్సీ, జైసింగ్, రాజశేఖర్, సంతోష్ పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానం





**రామారెడ్డి జనవరి 04 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ బండి ప్రవీణ్, ఉపసర్పంచ్ హనుమయ్యల్ల నవీన్, వార్డ్ మెంబర్ చౌకి చిన్న లక్ష్మ,లను రామారెడ్డి విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం నుండి సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘానికి నాయొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పడం ఆనందించ దగ్గ విషయం ఇట్టి కార్యక్రమంలో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వడ్ల లక్ష్మ రాజశీ, ప్రధాన కార్యదర్శి వడ్ల స్వామి, కోశాధికారి గాయత్రి ప్రసాద్,సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నూతన సర్పంచ్ కు సన్మానం

**రామారెడ్డి జనవరి 04 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రామారెడ్డి గ్రామ పౌరుడు గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ ,ఉప సర్పంచ్ నవీన్, ఐదవ వార్డ్ మెంబర్ కోటూరి పద్మ లను ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు



# వెనిజువేలాపై అమెరికా దాడి దురహంకార చర్య

## సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ



**నిజామాబాద్ రూరల్: జనవరి 4 (ప్రజా జ్యోతి)**
వెనిజువేలాపై అమెరికా చేపట్టిన దాడి దురహంకారపూరితమైన చర్యగా పేర్కొంటూ, ఇది అంతర్జాతీయ చట్టాలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సిరికొండలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పి. రామకృష్ణ మాట్లాడుతూ, వెనిజువేలా దేశ అధ్యక్షుడు నికోలస్ మధురోను ఆయన భార్యతో సహా అమెరికా బంధించడం ప్రజాస్వామ్యవాదులు, శాంతి ప్రియులు అందరూ తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. ఒక సార్వభౌమ దేశంపై దాడి చేసి, ఆ దేశాధినేతను భార్య సమేతంగా బంధించడం ఉగ్రచర్య తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. ఇది అంతర్జాతీయ చట్టాలు, సంప్రదాయాలు, నైతిక విలువలను పూర్తిగా తుంగలో తొక్కడమేనని విమర్శించారు.వెనిజువేలాలో విస్తారంగా ఉన్న చమురు నిల్వలు, ఖనిజ సంపదను దోచుకోవాలనే దురుద్దేశంతోనే అమెరికా ఈ సైనిక చర్యకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. అగ్రరాజ్యంగా భావించబడే అమెరికా తనకు నచ్చని దేశాలను నయానో, భయానో లొంగదీసుకోవడం, మాట వినని దేశాధినేతలను శిక్షంచడం అలవాటుగా మార్చుకుందని విమర్శించారు.ఇలాంటి చర్యలకు గతంలోనూ అమెరికా పాల్పడిందని గుర్తు చేస్తూ, 1989లో లాటిన్ అమెరికా దేశమైన పనామాపై దాడి చేసి ఆ దేశ పాలకుడు మాన్యుయెల్ నోరిగాను గద్దె దింపి శిక్షంచిందని, అలాగే 2003లో ఇరాక్‌పై యుద్ధం చేసి సద్దాం హుస్సేన్‌ను బంధించి శిక్షంచిందని పేర్కొన్నారు. ఇప్పుడు అదే విధంగా వెనిజువేలాపై దాడి చేసి అధ్యక్షుడు నికోలస్ మధురోను, ఆయన భార్యను బంధించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.
ఒక సార్వభౌమ దేశంపై ఏకపక్షంగా దాడులు చేసే అధికారం అమెరికాకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి దాడులను ప్రపంచ ప్రజలు, ప్రజాస్వామ్య శక్తులు ఏకమై ఖండించాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ఉకామారెడ్డి సంయుక్త జిల్లా నాయకులు ఆర్. రమేష్, డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, బి. బాబన్న, ఎం. సాయిరెడ్డి, మండల నాయకులు ఎం. లింబాద్రి, ఇ. రమేష్, బి. సర్పంచ్, బి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు కీలకం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

## రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర బిన్ అందాన్



**నిజామాబాద్ రూరల్: జనవరి, 4 (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ శ్రీ తాహెర్ బిన్ అందాన్‌ను ఆయన స్వగ్రామమైన సిరికొండలో ఆదివారం హుస్సేన్‌నగర్ సర్పంచ్ జిల్లామల్లేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు సంప్రదాయబద్ధంగా ఆత్మీయ స్వాగతం పలికి, గ్రామ ప్రజల తరఫున గౌరవం తెలిపారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో చైర్మన్ తాహెర్ బిన్ అందాన్ మాట్లాడుతూ, రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు పార్టీకి కీలకమైనవని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా స్థానిక సంస్థల్లో పార్టీ బలాన్ని పెంచుకోవచ్చని, అందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, అభివృద్ధి మరియు సంక్షమ పథకాలను ప్రజలకు చేరవేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, హుస్సేన్ నగర్ గ్రామ అభివృద్ధికి రాష్ట్ర స్థాయి నాయకుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామంలో రహదారులు, తాగునీరు, విద్య, మైనారిటీ సంక్షమ కార్యక్రమాలు మరింత విస్తృతంగా అమలు కావాలంటే ఉర్దూ అకాడమీ చైర్మన్ సహాయ సహకారాలు అందించాలని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేసి రెడ్డి శ్రీనివాస్, తీనేటి నరేష్ రెడ్డి, దుమాల గంగారెడ్డి, తీనేటి గంగారెడ్డి తదితరులు పాల్గొని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్ణయించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగి, కాంగ్రెస్ పార్టీ ఐక్యతను చాటిచెప్పింది.

# మతాలకు అతీతంగా మానవత్వానికి నిదర్శనం

## లొంక రామలింగేశ్వర స్వామి ఆలయంలో ముస్లిం వ్యక్తి అన్నసత్రం

నిజామాబాద్ రూరల్: జనవరి, 4 (ప్రజా జ్యోతి)
సిరికొండ మండల కేంద్రానికి సుమారు 7 కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవి కొండల మధ్య వెలసిన లొంక రామలింగేశ్వర స్వామి మహాక్షేత్రం (లొంక)లో ప్రతి సోమవారం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నసత్ర కార్యక్రమం భక్తుల విశేష ఆదరణతో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన అన్నసత్ర కార్యక్రమానికి సిరికొండ గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ వ్యక్తి శ్రీ షేక్ ఉస్మాన్ పాషా గారు పూర్తి ఖర్చులు భరిస్తూ మతాలకు అతీతంగా మానవత్వాన్ని చాటుకున్నారు. అన్నసత్ర నిర్వహణకు అవసరమైన మొత్తం వ్యయాన్ని ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేయడమే కాకుండా, స్వయంగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు.
వివిధ మతాల మధ్య స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించేలా ఆయన చేసిన ఈ సేవకు భక్తులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని మరింత బలోపేతం చేసే ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని పలువురు కొనియాడారు.
ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీ షేక్ ఉస్మాన్ పాషా గారిని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మతభేదాలను దాటి సేవాభావంతో ముందుకు వచ్చిన ఉస్మాన్ పాషా గారి సేవలు మరింత మందికి ప్రేరణగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అవధూత గంగాధర్, బాడాల సంతోష్, గ్యామ శోభన్, పారుపల్లి రాజకుమార్, కంచెట్టి లక్ష్మనారాయణ, తాళ్ల శ్రీనివాస్, కోల భూపతిరాజు, బోయిడి ప్రకాష్, కనగదుల నవీన్, సల్ల భాస్కర్, నాగేష్, పెయింట్ శేఖర్, నరేష్, రాజు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామపంచాయతీకి పనులు ప్రారంభం





**రామారెడ్డి జనవరి 04 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలంగౌడుగుమర్రి తండాలోని నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం మరియు అంగన్వాడీ భవన నిర్మాణం కోసం గౌడుగుమర్రి తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ సలావత్ రవి నాయక్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్, దామల, బాబూరావు, మోహన్,బాల్య, శ్రీరామ్, రవీందర్, గోవింద్, పాల్గొన్నారు.

# బాధితున్ని పరామర్శించిన ఉప సర్పంచ్.



**కమ్మర్ పల్లి జనవరి 4, ప్రజా జ్యోతి**
కమ్మర్ పల్లి మండలకేంద్రనికి చెందిన కరిపి కిషన్ ను గత మూడు రోజుల కిందట కుక్క కర వడం తో మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆదివారం రోజున గ్రామ ఉపసర్పంచ్ అశోక్ పర్మార్శించారు ధైర్యంగా ఉండ అని చెప్పడం కూడా జరిగింది

# మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఏకార్ పాషా నియామకం.

**రెంజల్, జనవరి 04(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఏకార్ పాషాను ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంజల్ మండలంలోని 15 గ్రామాల ఉపసర్పంచ్ లందరూ కలిసి ఏకగ్రీవంగా మండల ఉపసర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మండల ఉప సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు గా శ్రీనివాస్ గౌడ్,చీలం మానస రాకేష్, ప్రధాన కార్యదర్శి గా చరణ్ సింగ్, కార్యదర్శి గా నాగేష్, గౌరవ అధ్యక్షులు గా కూద్దుస్, సలహాదారుగా జాదవ్ సుశీల, గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఏకార్పాషా మాట్లాడుతూ ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికై అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినటువంటి ఆయా గ్రామాల ఉప సర్పంచులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# చైనా మాంజా తయారీదారులు, విక్రేతలకు పోలీసుల హెచ్చరిక

**చైనా మాంజా వల్ల ప్రాణహాని జరిగితే హత్య నేరం కింద కేసులు నమోదు : పోలీస్ కమిషనర్ వెల్లడి**

**నిజామాబాద్ రూరల్: జనవరి, 4 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో చైనా మాంజా వాడకంపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. చైనా మాంజా కారణంగా ఎవరికైనా ప్రాణహాని కలిగితే సంబంధిత వ్యక్తులపై హత్య నేరం కింద కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల ప్రజలకు పోలీసులు కీలక సూచనలు చేశారు. చైనా మాంజా వాడకం వల్ల ప్రజలకు మాత్రమే కాకుండా జంతువులకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశముందని తెలిపారు. గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఇకపై చైనా మాంజా విషయంలో ఎలాంటి సడలింపులు ఉండవని స్పష్టం చేశారు.

ఎవరైనా చైనా మాంజాను నిల్వ ఉంచిన, తయారు చేసిన, విక్రయించిన లేదా అమ్మకానికి ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఇప్పటికే కొంతమంది హైదరాబాదు నుంచి నిజామాబాద్‌కు చైనా మాంజాను తరలించినట్లు పోలీసులకు సమాచారం అందిందని పేర్కొన్నారు. అలాంటి వారు తమ వద్ద ఉన్న చైనా మాంజాను వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని లేదా పూర్తిగా నాశనం చేయాలని సూచించారు. బయట పడేసినట్లయితే ప్రజలకు, జంతువులకు తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముందని హెచ్చరించారు. అలాగే, చైనా మాంజా విక్రయించిన వ్యక్తుల మాంజాతో



ఏదైనా ప్రమాదం జరిగితే, విక్రేతలు కూడా ఆ కేసుకు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని పోలీసులు స్పష్టం చేశారు.

కావున, పోలీసుల సూచనలకు విరుద్ధంగా ఎవరైనా చైనా మాంజాను నిల్వ ఉంచిన లేదా విక్రయించినట్లు తేలితే, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరి వద్దైనా చైనా మాంజా ఉన్నట్లయితే, తమ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని సూచించారు.

అలాగే, ఎవరైనా చైనా మాంజా ఉపయోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన పక్షంలో, సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని లేదా డయల్ 100కు కాల్ చేయాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య భరోసా ఇచ్చారు.

# డిచ్పల్లిలో సర్పంచులకు ఉప సర్పంచ్లకు అవగాహన కార్యక్రమం





**నిజామాబాద్ రూరల్: జనవరి, 4 (ప్రజా జ్యోతి)**

డిచ్‌పల్లి మండలంలోని గ్రామాలలో ఇటీవల ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు ఆదివారం డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు సీఐ కె. వినోద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సీఐ కె. వినోద్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అరికట్టవచ్చని, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే ప్రమాదాలు, ప్రాణనష్టం గురించి వివరించి, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రజలను చైతన్యపరచాలని కోరారు.

అలాగే సైబర్ క్రైమ్ మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్‌ల నుంచి ప్రజలను కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. నార్కోటిక్స్, మత్తుపదార్థాల దుర్వినియోగం గ్రామ సమాజాన్ని దెబ్బతీస్తోందని, వీటిని పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లను కోరారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి సహకరించాలని తెలిపారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై షరీఫ్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని వివిధ అంశాలపై వివరించారు. కార్యక్రమం సానుకూల వాతావరణంలో సాగి, ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేయాలనే సందేశాన్ని ఇచ్చింది.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి న్యాయం చేయాలంటూ ఫిర్యాదు

**కానిస్టేబుల్ కారుతో ఢీకొన్న ఘటనపై ఆలస్యంగా కేసు నమోదు**

**నిజామాబాద్ రూరల్: జనవరి, 4 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో గత నెల 27వ తేదీన బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం, కుమ్మరి గంగాధర్ అనే వ్యక్తి రోడ్డు పక్కన తన బండిని నిలుపుకొని ఉండగా, సిరికొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సుధాకర్ అనే కానిస్టేబుల్ కారుతో వచ్చి ఢీకొట్టాడని బాధితుడు ఆరోపించారు.

ఈ ప్రమాదంలో తన ఛాతికి తీవ్ర గాయం కావడంతో వైద్య ఖర్చులు భరిస్తానని ఆ సమయంలో కానిస్టేబుల్ హామీ ఇచ్చాడని గంగాధర్ తెలిపారు. దాంతో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని తిరిగి వచ్చిన తర్వాత దావాఖాన ఖర్చులు ఇవ్వాలని అడిగితే, "దెబ్బలు ఏమి తగలలేదు, డబ్బులు ఇవ్వను, కేసు పెట్టుకుంటే పెట్టుకో, ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకో" అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడినట్లు బాధితుడు వాపోయారు. ఈ ఘటనపై డిసెంబర్ 30న సిరికొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందించగా, ఈరోజు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జె. రామకృష్ణ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బాధితుడు కుమ్మరి గంగాధర్ తనకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను వేడుకున్నారు.



# బాపునగర్‌లో యువకుడు అదృశ్యం



**బోధన్ జనవరి 04 (ప్రజాజ్యోతి)**



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం బాపునగర్ గ్రామానికి చెందిన హరిబాబు (22) అనే యువకుడు ఆదివారం ఉదయం నుండి అదృశ్యమైనట్లు సమాచారం. బాపునగర్ గ్రామానికి చెందిన హరిబాబు ఆదివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన తరువాత తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అన్ని చోట్ల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో, హరిబాబు తల్లి రేపాక పుష్ప ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎడపల్లి పోలీసులు యువకుడి అదృశ్యంపై విచారణ ప్రారంభించారు. ఎవరైనా హరిబాబు ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

**బోధన్ జనవరి 04 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలకేంద్ర పరిధిలోని నీళ్లమడుగు ప్రాంతంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అర్సపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై ఎరాజ్‌పల్లి గ్రామంలోని అత్తవారింటికి వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహిళ తలకు తీవ్ర గాయం కావడంతో అధిక రక్తస్రావం జరిగి ఆమె ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు సమాచారం. భర్త హెల్మెట్ ధరించడంతో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఓ కానిస్టేబుల్ సంఘటనా స్థలానికి చేరుకొని అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో బాధితులను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్లో ఎటువంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు

# పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

**బోధన్ జనవరి 04 (ప్రజాజ్యోతి)**

ఎడపల్లి మండలంలోని మంగల్పహాడ్ గ్రామానికి చెందిన అరుణ్, నిజామాబాద్ పట్టణానికి చెందిన నిఖిత అనే యువతి పరస్పరం ప్రేమించుకుని ఆదివారం గుడిలో వివాహం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తమకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రక్షణ కల్పించాలని కోరుతూ ఎడపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ ప్రేమజంటకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇరువురి కుటుంబ సభ్యులతో మాట్లాడి, చట్టపరమైన అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఇద్దరూ పెద్దల సమక్షంలో నిర్ణయం తీసుకున్నామని, స్వచ్ఛందంగా వివాహం చేసుకున్నామని తెలిపారు. చట్టప్రకారం ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ముత్యాల రమ తెలిపారు.

